మెట్టుగుట్టను పర్యాటకంగా తీర్చిదిద్దుతాం

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

మ్యాపును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మడికొండ, ఫిబ్రవరి 23: మెట్టుగుట్టను పర్యాటకంగా తీర్చిదిద్దుతామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మడికొండలోని శ్రీమెట్టుగుట్ట దేవస్థానాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వయంభూ మెట్టురామలింగేశ్వరస్వామికి అభిషేకం, సీతారామచంద్రస్వామి వారికి అర్చన చేశారు. అనంతరం ఈవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ ప్రాశస్త్యం, అభివృద్ధి పనుల గురించి ఈవో శేషుభారతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యాటకులను మెట్టుగుట్ట ఆకర్షించేలా కృషి చేస్తామన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చే పర్యాటకుల సౌకర్యార్థం ప్రత్యేక కాటేజీలను నిర్మించి ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకునే సదుపాయం కల్పిస్తామన్నారు. దీనివల్ల నగరంలోని భద్రకాళి, వేయి స్తంభాలగుడి, ఐనవోలు, కొత్తకొండ, రామప్ప, ఖిలావరంగల్ తదితర ప్రదేశాలను సందర్శించి కాటేజీల్లో స్టే చేసేలా ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. మేడారం జాతర ముగిసిన వెంటనే మెట్టుగుట్ట పాలకవర్గం ఏర్పాటు చేస్తామని, మహాశివరాత్రి జాతరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సదుపాయాలు కల్పిస్తామన్నారు. కాగా, రెగ్యులర్ ఈవోను నియమించాలని పలువురు భక్తులు కోరడంతో అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అంతకు ముందు కోతకు గురైన రోడ్డు మరమ్మతులను ఆయన ప్రారంభించారు. అనంతరం నిత్యాన్నదాన సత్రాన్ని పరిశీలించి భోజనం చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్‌రావు, పెరుమాండ్ల రామకృష్ణ, నాయకులు బైరి లింగమూర్తి, బైరి రాజు, కుర్ర మోహన్, పైడిపాల రఘుచందర్, గుర్రం అమర్‌నాథ్, వస్కుల శ్రీను, బోగి కృష్ణ, దండిగం శ్రీను, దండిగం సదానందం, కుక్కల సమ్మయ్య పాల్గొన్నారు.

కోటి దాటిన ఆదాయం

ఐనవోలు మల్లన్న ఆలయ హుండీల లెక్కింపు

ఐనవోలు, ఫిబ్రవరి 23: ఐనవోలు మల్లికార్జునస్వామి హుండీ ఆదాయాన్ని ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. 35 రోజులకు 18 హుండీలను లెక్కించగా, రూ. 44.46 లక్షల నగదు, వివిధ రకాల టిక్కెట్ల ద్వారా రూ. 1.32 కోట్ల ఆదాయం సమకూరింది. హుండీ, టిక్కెట్ల ద్వారా మొత్తం రూ. 1,76,48,169 వచ్చినట్లు ఈవో చెప్పారు. పరిశీలకులుగా ఎండోమెంట్ నుంచి జీ సంజీవరెడ్డి, ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, హెడ్ కానిస్టేబుల్ రఘునారెడ్డి, కానిస్టేబుల్ మునిగాల రాజు, శ్రీలక్ష్మి వేంకటేశ్వర సేవా సమితి మహబూబాబాద్, అర్చకులు, సిబ్బంది కిరణ్, మధుకర్, శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

53 రోజులకు రూ. 2.77 కోట్లు

ఐనవోలులో బ్రహ్మోత్సవాల అనంతరం హుండీ ఆదాయం లెక్కించగా రూ. 1,00,70,265 రికార్డు స్థాయి ఆదాయం నమోదు కావడంతో అధికారులు, భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. అయితే, గత రికార్డును బ్రేక్ చేస్తూ 35 రోజులకు రూ. 1,76,48,169 ఆదాయం సమకూరింది. 53 రోజులకు హుండీలు, టికెట్ల ద్వారా సమకూరిన ఆదాయం రూ. 2,77,18,434. కాగా, కేసీఆర్ ప్రభుత్వం ఆలయాన్ని చేసిన అభివృద్ధి వల్లే ఈ ఆదాయం సమకూరిందని భక్తులు, ఆధ్యాత్మికవేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

హుండీ లెక్కిస్తున్న సేవాసమితి సభ్యులు

కరూర్ వైశ్యా బ్యాంక్ | హనుమకొండ శాఖ, వరంగల్ జిల్లా.
నగల వేలం ప్రకటన
ఈ దిగువ తెలిపిన నగలను బ్యాంకు వారు బహిరంగ వేలం ద్వారా వేలం వేయ నిర్ణయించినారు. కావున తెలియజేయడమైనది.

వేలం జరుగు స్థలము	: కరూర్ వైశ్యా బ్యాంక్, #1-7-1187/1, బాలసముద్రం, M/S. Dr. వి.యస్. రెడ్డి కాంప్లెక్స్, మేన్ రోడ్, హనుమకొండ -506001. ఫోన్: 0870-2571221, 0870-2551277.
నగల తనిఖీ మరియు సమయము	: తేది. 12-3-2024 మ॥ 3 గం.ల నుండి 3.30 గం.ల వరకు (బ్యాంకు పనిదినములలో)
వేలం జరుగు తేది మరియు సమయం	: తేది. 12-3-2024 రోజున మ॥ 3.30 గం.లకు

నగల తాలూకు వివరములు

క్ర. సం.	ఋణ గ్రహీతల పేరు మరియు చిరునామా	ఖాతా నెం.	నగల వివరములు	స్థూల బరువు (గ్రాములలో)
1.	తన్నీరు ప్రసాద్, తండ్రి: వెంకటయ్య, MIG 152, కీర్తినగర్, గొర్రెకుంట, వరంగల్.	1445950000007463	చైన్-1, 2 వరుసల గోపికాడు-1, రింగ్స్-2	61.700
		1445951000011097	బ్రాస్ లెట్-1, చైన్-3, కమ్మలు-6, నెక్లెస్-2, 2 వరుసల గోపికాడు-1, మాటీలు-6, రింగ్స్-6, కమ్మలు గుచ్చాలు-6, నల్లపూసలచైన్-2	232.400

ముఖ్య నియమ నిబంధనలు: 1) పైన తెలిపిన ఋణ గ్రహీతలకు గతంలో జారీచేసిన నోటీసులకు (అవి అందినను లేక ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చినను) దీనిని ఆఖరి నోటీసుగా భావించవలసినది. 2) ఒకవేళ ఋణ గ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. 3) రూ. 10,000/- ధరావతును బ్యాంక్ వారినే వేలం తేది మధ్యాహ్నం 2.00 గం.ల వరకు మాత్రమే స్వీకరించబడును. 4) విజయవంతమైన పాటదారుడు వేలం తేది సాయంత్రం 5.00 గం.లోగా ధరావతు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. 5) నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు పరిశీలుకోవలెను. అందుకు బ్యాంక్ బాధ్యత వహించజాలదు. 6) ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండానే వేలంను పాక్షికముగా గాని పూర్తిగా గాని రద్దు చేయు అధికారము బ్యాంకుకు కలదు. 7) పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా బుజువులను ప్రాథమికముగా దాఖలు చేయుట తప్పనిసరి. 8) ఇతర పూర్తి నియమ నిబంధనల కొరకు ఈ దిగువ బ్రాంచి నందు సంప్రదించగలరు.
ఇట్లు : 1-7-1187/1, బాలసముద్రం, M/S. Dr. వి.యస్. రెడ్డి కాంప్లెక్స్, మేన్ రోడ్, హనుమకొండ -506001.
ఫోన్: 0870-2571221, 0870-2551277.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
PLOT FOR SALE
★ఈ రోజే ఇల్లు కట్టుకోవచ్చు-కాటేజ్/గెస్ట్‌హౌజ్/కొరకు 1 గజం రూ॥ 3000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్) కు 2 కి.మీ., యాదగిరి గుట్టకు 4 కి.మీ., ఇండ్ల మధ్యలో - లిమిటెడ్ ప్లాట్లు A. ప్రవీక్ 9581478475 NTW-323017
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892
WANTED
jobs Apply Now!
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999. NT-313897
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ఆత్మకూరు: దేవతలను దర్శించుకుంటున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

దేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్న చల్లా దంపతులు

గద్దెల వద్ద అమ్మవార్లను దర్శించుకుంటున్న భక్తులు

వన దేవతలకు జన నీరాజనం

- గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క-సారలమ్మ
- భక్తులతో కిక్కిరిసిన అగ్రంపహాడ్ జాతర

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పిస్తున్న మేయర్ గుండు సుధారాణి

భీమదేవరపల్లి : ములుకనూరు సమ్మక్క జాతరలో..

ఆత్మకూరు, ఫిబ్రవరి 23 : అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మ దేవతలు గద్దెలపై కొలువు దీరారు. భక్తులు శుక్రవారం తండోపతండాలుగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. తమ పిల్లాపాపలు సుఖ సంతోషాలతో జీవించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో డీసీపీ రవీందర్, ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిశోర్‌కుమార్, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, సీఐలు సంతోష్, రవిరాజు, ఎండోమెంట్ అధికారి శేషగిరి, జాతర చైర్మన్ శీలం రమేశ్ పాల్గొన్నారు.

తల్లులను దర్శించుకున్న ఎమ్మెల్యే రేవూరి

అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ తల్లులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి దంపతులు దర్శించుకుని మొక్కులను చెల్లించారు.మండలాధ్యక్షుడు రమేశ్ పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించిన జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్

భీమదేవరపల్లి: గిరిజనుల ఆరాధ్య దైవాలు సమ్మక్క-సారలమ్మ జాతర భక్తజనంతో కిక్కిరిసిపోయింది. ములుకనూరు, కొత్తకొండ జాతరకు శుక్రవారం భక్తజనం పోటెత్తింది. అమ్మవార్లకు నిలువెత్తు బంగారం సమర్పించారు. ఎదురుకోళ్లతో మొక్కులు చెల్లించుకున్నారు. జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్, ఎంపీపీ జక్కుల అనిత, జడ్పీటీసీ వంగ రవి వనదేవతలను దర్శించుకున్నారు. చైర్మన్లు మాడుగుల వీరస్వామి, వూదరి రవీందర్, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు నండ్రు సాయిబాబు, నీలోజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మేడారంలో తల్లులకు కుటుంబసమేతంగా మొక్కులు సమర్పించి, బయటకు వస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, సిరిసిల్ల రాజయ్య

అమ్మవారిపేటలో భక్తుల సందడి

మడికొండ: గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ అమ్మవారిపేటలో సమ్మక్క-సారలమ్మ జాతర కొనసాగుతున్నది. వనదేవతలు గద్దెలపై కొలువై ఉండడంతో శుక్రవారం భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో జాతర పరిసరాలు కోలాహలంగా మారాయి. బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్, బీజేపీ నేత ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కార్పొరేటర్ జలగం అనిత వన దేవతలను దర్శించుకున్నారు.

మడికొండ : గద్దెల వద్ద మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

మొక్కులు చెల్లించుకున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

మొక్కులు చెల్లించుకున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 23 : మండలంలోని దామెరలోని సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేశ్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, ఎల్తూరి స్వామి, తంగెడ నగేశ్, తంగెడ శాలినీమహేందర్, కడారి రాజు, జాతర కమిటీ చైర్మన్ ఠాకూర్ రాంసింగ్ పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యాలపై ఎర్రబెల్లి ఆరా

వనదేవతలను దర్శించుకున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

మేడారంలో క్యూలో భక్తుల సమస్యలు తెలుసుకొని వస్తున్న ఎర్రబెల్లి

ములుగు, ఫిబ్రవరి 23(నమస్తే తెలంగాణ) : మేడారం మహాజాతర సందర్భంగా గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్నారు. దర్శనానికి వెళ్తున్న సమయంలో క్యూలో ఉన్న భక్తులను దయాకర్‌రావు సౌకర్యా లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మొక్కులు చెల్లించుకునే రోజున వీఐపీలు రావడం కారణంగా దర్శనానికి ఆలస్యం అవుతుందని తెలిపారు. వీఐపీల రాకతో 4 నుంచి 5గంటలు క్యూలో ఇబ్బంది పడుతున్నామని కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయక ఇబ్బందులు పడ్డామని తెలిపారు. జాతర పరిసర ప్రాంతాల్లో కూడా భక్తులకు తగినన్ని ఏర్పాటు చేయలేదని కొందరు ఎర్రబెల్లి దృష్టికి తీసుకెళ్లారు. తాగునీటి కొరత ఎక్కువగా ఉందని, అధిక ధరకు నీళ్లు కొనుగోలు చేయలేక పోయామని చెప్పుకున్నారు.

గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా బదిలీ

కరీమాబాద్, ఫిబ్రవరి 23 : వరంగల్ మహా నగరపాలక సంస్థ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా శుక్రవారం బదిలీ అయ్యారు. ప్రభుత్వం ఆయనకు జనగామ జిల్లా కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చింది. 21 మే 2023న గ్రేటర్ కమిషనర్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. 9 నెలల పాటు పని చేసిన ఆయన ఎన్నికల్లో సైతం సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. కాగా, ప్రభుత్వం వరంగల్ గ్రేటర్ నూతన కమిషనర్‌గా ఎవరినీ నియమించలేదు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తాకు కమిషనర్‌గా పోస్టింగ్ ఇవ్వనున్నట్లు సమాచారం.

దరఖాస్తుల ఆహ్వానం

గిర్మాజీపేట, ఫిబ్రవరి 23: చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో తాత్కాలిక పద్ధతిలో ఖాళీగా ఉన్న ఒక స్టాఫ్ నర్స్ పోస్టుకు జిల్లాకు చెందిన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పాసై ఏఎన్ఎం ట్రైనింగ్ చేసిన అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారంతోపాటు అర్హత పత్రాల జిరాక్స్ ప్రతులను జత చేసి ఈ నెల 29న సాయంత్రంలోగా తన కార్యాలయంలో అందించాలని డీఈవో సూచించారు. ఈ పోస్టు కోసం గతేడాది డిసెంబర్‌లో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ చేయనవసరం లేదని కోరారు.

విరాళం అందజేస్తున్న దాతలు

శివాలయ పునర్నిర్మాణానికి విరాళాలు

దామెర, ఫిబ్రవరి 23 : మండల కేంద్రంలోని ప్రాచీన రామలింగేశ్వర శివాలయ పునరుద్ధరణ పనులను శివం ట్రస్ట్ చైర్మన్ బిల్లా రమణారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తాడ్వాయి వినయ్‌కుమార్‌రెడ్డి-లక్ష్మి, సంగు గోవర్ధన్‌రెడ్డి దంపతులు చెరో రూ.2లక్షలు, పొలుసాని మధుకర్‌రెడ్డి, పొలుసాని శ్రీనివాస్‌రెడ్డి చెరో రూ.50 వేలు విరాళం అందజేశారు. మార్చి 1,2,3వ తేదీల్లో శివాలయంలో శివలింగ ప్రతిష్ఠాపన పూజలు జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని చైర్మన్ రమణారెడ్డి కోరారు. మద్దసాని సహోదర్‌రెడ్డి, ఎంపీటీసీ కృపాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

బ్యానర్ ఆవిష్కరిస్తున్న సభ్యులుబ్యానర్ ఆవిష్కరిస్తున్న సభ్యులు

నేడు సామూహిక సత్యనారాయణ వ్రతాలు

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 23: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మాఘ పౌర్ణమి సందర్భంగా హనుమకొండ హంటర్‌రోడ్డులోని అభయాంజనేయస్వామి ఆలయంలో శనివారం ఉదయం 9.30 గంటలకు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించనున్నట్లు టీటీడీ కార్యక్రమ నిర్వాహకుడు రామిరెడ్డి కృష్ణమూర్తి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆలయంలో ప్రచార బ్యానర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మార్త రాజేందర్, సభ్యులు పెరుకారి శ్రీధర్‌రావు, సంపత్‌రావు, గునిగంటి సీతారామారావు, వెంకటేశ్వర్‌రావు, తక్కళ్లపల్లి కిషన్‌రావు, కొత్త సాంబశివరెడ్డి, పిన్నింటి కిషన్‌రావు పాల్గొన్నారు.

నేటి ప్రత్యేక గ్రీవెన్స్ రద్దు

గిర్మాజీపేట, ఫిబ్రవరి 23: కలెక్టరేట్‌లో శనివారం దివ్యాంగులు, వృద్ధుల కోసం నిర్వహించనున్న ప్రత్యేక గ్రీవెన్స్‌ను మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా రద్దు చేసినట్లు డీడబ్ల్యూవో ఎం శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని దివ్యాంగులు, వృద్ధులు గమనించి నేడు కలెక్టరేట్‌కు రావొద్దని ఆమె కోరారు.

పెద్దల పండుగకు ఏర్పాట్లు

స్థలాన్ని చదును చేయిస్తున్న జబ్బార్

కరీమాబాద్, ఫిబ్రవరి 23: ఈ నెల 25న పెద్దల పండుగకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఖబ్రస్తాన్‌లో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఖబ్రస్తాన్, ఈద్గా అధ్యక్షుడు ఎంఏ జబ్బార్ తెలిపారు. పెద్దల పండుగను పురస్కరించుకుని శుక్రవారం ఫోర్టురోడ్డులోని ఖబ్రస్తాన్‌లో ట్రాక్టర్, జేసీబీతో చదును చేయించారు. అందరి సహకారంతో ఈద్గా, ఖబ్రస్తాన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు జబ్బార్ తెలిపారు. చాంద్ పాషా, అష్రఫ్, హసన్ అలీబేగ్, మాషుఖ్, ఆజమ్, షఫీ, సాదిక్ ఉన్నారు.

మద్యం షాపు యజమానుల 'బెల్ట్' దందా

- ఒక్కో వైన్స్‌కు నాలుగు గ్రామాల్లో బెల్ట్ షాపులు
- మద్యం బాటిళ్లపై లిక్కర్ దుకాణాల స్టిక్కర్లు
- ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే వ్యాపారం

బెల్టుషాప్‌కు ఇచ్చిన మద్యం బాటిళ్లపై వైన్‌షాపు స్టిక్కర్

కమలాపూర్, ఫిబ్రవరి 23 : మండలంలో మద్యం షాపు యజమానులు సిండికేట్ దందాకు తెరలేపారు. అధిక లాభాలు గడించేందుకు బెల్టుషాపుల నిర్వాహకులతో ఒప్పందం చేసుకుని అడ్డదారులు తొక్కుతున్నారు. మండలంలోని 24 గ్రామాల్లో ఆరు మద్యం షాపులు ఉన్నాయి. కమలాపూర్‌లో మూడు, ఉప్పల్, శ్రీరాములపల్లి, శనిగరంలో మూడు షాపులు ఉన్నాయి. ఒక్కో మద్యం షాపు యజమాని నాలుగు గ్రామాల చొప్పున పంచుకుని, బెల్ట్‌షాపుల నిర్వాహకులు తమ షాపులోనే మద్యం కొనుగోలు చేయాలని నిబంధన పెట్టారు. కొనుగోలు చేసే మద్యం బాటిళ్లపై షాపు పేరుతో స్టిక్కర్లను అంటిస్తున్నారు. అయితే బెల్ట్‌షాపులకు అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఇటీవల మండలంలో ఎక్సైజ్ అధికారులు అనుమానం ఉన్న బెల్టుషాపుల్లో తనిఖీలు చేశారు. మద్యం బాటిళ్లకు స్థానిక వైన్‌షాపు స్టిక్కర్ ఉండడంతో వదిలేశారు. మండలంలోని వైన్స్‌లోనే మద్యం కొనుగోలు చేయాలని, లేదంటే సీజ్ చేస్తామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించినట్లు తెలిసింది. ప్రభుత్వం బెల్టుషాపులు ఎత్తేస్తామని చెప్పినా ఎక్సైజ్ అధికారులు మామూళ్లు తీసుకుంటూ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమ షాపులో మద్యం కొనుగోలు చేయడం లేదనే అక్కసుతో ఇటీవల మండల కేంద్రంలో ఓ దాబా నిర్వాహకుడిని మద్యం వ్యాపారులే టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టించినట్లు ప్రచారం జరుగుతోంది.

మోసం చేసిన వ్యక్తికి నాలుగేళ్ల జైలు

శాయంపేట, ఫిబ్రవరి 23 : అరటి మొక్కలు ఇస్తానని నమ్మబలికి మోసం చేసిన వ్యక్తికి నాలుగు సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధిస్తూ పరకాల కోర్టు న్యాయమూర్తి లింగం శాలిని శుక్రవారం తీర్పు వెలువరించారు. ఎస్సై దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. శాయంపేట మండలం కొత్తగట్టుసింగారం గ్రామానికి చెందిన ఆలేటి సతీశ్ 2017 జూన్‌లో కిసాన్ ఆగ్రో బయోటెక్ నుంచి ఉప్పునూతల రామ్మూర్తి, కోల మల్లయ్య కోసం అరటి మొక్కలు తీసుకొచ్చాడు. అయితే శాయంపేటకు చెందిన నల్లెల రమేశ్ మల్లయ్య ఇంటికి మొక్కల వాహనం వెళ్లగా తన ఇంట్లో పెట్టుకుని మల్లయ్యకు తర్వాత ఇస్తానని చెప్పి 800 అరటి మొక్కలను తీసుకున్నాడు. కానీ మొక్కలను మల్లయ్యకు ఇవ్వకుండా సతీశ్ మోసం చేశాడు. దీంతో మల్లయ్య ఫిర్యాదు మేరకు 2017లో రమేశ్‌పై పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. సాక్షులను విచారించిన కోర్టు రమేశ్‌కు నాలుగు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, రూ.4వేల జరిమానా విధించిందని ఎస్సై తెలిపారు. ఏపీపీ రుధిర, సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి నిందితుడికి శిక్ష పడేలా చేసిన కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస ప్రసాద్‌ను ఏసీపీ కిశోర్‌కుమార్, సీఐ రంజిత్ రావు అభినందించారు.

పరకాలలో ఐదుగురికి..

పరకాల : భూమిని ఆక్రమించిన ఐదుగురికి 15 నెలల జైలు శిక్షతో పాటు రూ.12,500 జరిమానా విధిస్తూ పరకాల కోర్టు జడ్జి శాలిని శుక్రవారం తీర్పు వెల్లడించారు. సీఐ రవిరాజు కథనం ప్రకారం సీతారాంపురం గ్రామానికి చెందిన నల్లెల లింగమూర్తి ఇంటి హద్దు భూమిని ఆక్రమించి గోడను ధ్వంసం చేసిన మైక మొగిలయ్య, మైక భిక్షపతి, మైక రమేశ్, ఎం సూరమ్మ, మైక ఉమపై 2016లో పోలీసులు కేసు నమోదు చేశారు. పరకాల మెజిస్ట్రేట్ సాక్షులను విచారించి నిందితులకు జైలు శిక్ష విధించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ అర్థ కుమరా, కోర్టు కానిస్టేబుల్ సిలివేరు బాబును పోలీసులు అభినందించారు.

బెటాలియన్ అడిషనల్ కమాండెంట్‌గా ప్రకాశ్‌రావు

కరీమాబాద్, ఫిబ్రవరి 23: మామునూరులోని 4వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్‌గా ఎంజీఎస్ ప్రకాశ్‌రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి, బెటాలియన్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఆయన ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగంలో పనిచేశారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

'అమిత్‌షా రాజీనామా చేయాలి'

కాశీబుగ్గ, ఫిబ్రవరి 23: యువ రైతు సుభాశ్‌చరన్ సింగ్ హత్యకు ప్రధాన కారకులైన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని ఇప్పూ నాయకులు డిమాండ్ చేశారు. కాశీబుగ్గ చౌరస్తాలో శుక్రవారం సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా హింసకాండకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హర్యానా సీఎం కట్టర్, ఆ రాష్ట్ర హోం మంత్రి అనిల్ విజ్‌పై వెంటనే హత్యానేరం కేసు నమోదు చేసి సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించిన రైతులపై కేంద్రం దాడి చేయడం సరికాదన్నారు. రైతు కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించి, పోలీసులు ధ్వంసం చేసిన ట్రాక్టర్లకు పరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో బాలరాజు, శంకరయ్య, భాస్కర్, ప్రతాప్, గంగుల దయాకర్, జగదీశ్, రమేశ్, సూరి, కుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.

మోదీ రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలి

నర్సంపేట: ప్రధానమంత్రి మోదీ రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలని ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి డిమాండ్ చేశారు. నర్సంపేటలో ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో ఢిల్లీ ఘటనపై నిరసన తెలిపారు. కార్యక్రమంలో బాబురావు, కొమురయ్య, రాజాసాహెబ్, రాగ సుధ, రాజమౌళి, రమేశ్, నాగరాజు పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, లక్ష్మి, కార్తీక్ పాల్గొన్నారు.

ఓరుగల్లు ఖాళీ..!

- నిర్మానుష్యంగా రహదారులు
- అంతా మేడారం పయనం

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 23: చారిత్రక ఓరుగల్లు ప్రజలు మేడారం బాట పట్టారు. రెండేళ్లకోసారి జరిగే సమ